# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 26 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 14, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్13(నమస్తే ఉదయం): తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది.





సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇంటిని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



విద్యార్థులతో కేంద్ర మంత్రులు

# పేదరికం లేని గ్రామాలు ఉండాలన్నదే నా కల

### - కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

రాజేంద్రనగర్, ఆగస్టు13(నమస్తే ఉదయం): కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి మంగళవారం జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్) ను సందర్శించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ సంస్థ 66 వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన కేంద్ర మంత్రులు కమలేష్ పాశ్వాన్, డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని, అధికారులు శైలేష్ కుమార్ సింగ్, ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, కేంద్రం నుంచి వచ్చిన అధికారులు తనూజా ఠాకూర్ ఖలో?, కరోలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ నూపుర్ తివారీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ,


"గ్రామాల్లో ఎవరూ పేదలుగా ఉండకూడదని, అందరికీ ఉపాధి కల్పించాలని, మహాత్మా గాంధీ అనే వారు అన్నారని గుర్తు చేసుకున్నారు. మేము గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.

మిగతా.. 2లో

## నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు
- గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్13,(నమస్తే ఉదయం): రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు



సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు

మిగతా.. 2లో

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

- పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
- నియోజకవర్గ నేతలతో కేటీఆర్ చిట్‌చాట్

హైదరాబాద్,ఆగస్ట్13(నమస్తే ఉదయం): బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాలకైనా సరే వదిలిపెట్టేది



లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం

మిగతా.. 2లో

## ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు

- వివిధ సమస్యలపై 475 మంది వినతులు

హైదరాబాద్,ఆగస్ట్13(నమస్తే ఉదయం): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120, మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి 60, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 53, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 38, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 168 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



నగదుతో ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మధు మోహన్ రెడ్డి

## ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్..

### లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిన వైనం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం): రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కడం సంచలనం రేపుతోంది. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఓ వ్యక్తి నుంచి 8 లక్షల లంచం తీసుకుంటుండగా ఓఆర్ ఆర్ పరిధిలో ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. జక్కిడి ముత్యంరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతోనే జాయింట్ కలెక్టర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నట్టు తెలుస్తోంది.ముత్యంరెడ్డి తనకున్న 14 గుంటల భూమిని ధరణి వెబ్ సైట్లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుండి తొలగించాలని కోరాడు.అయితే సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి అందుకోసం ఎనిమిది లక్షలు డిమాండ్ చేశాడని తెలుస్తోంది.దీంతో సదరు ముత్యంరెడ్డి ఇదే విషయాన్ని ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చాడు.


ముత్యంరెడ్డి నుంచి మధుమోహన్ రెడ్డి కారులో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీకి చెప్పాడు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్. దాంతో తమ ముందే జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేయాలంటూ ఏసీబీ అధికారులు ఆదేశించడంతో.. మధు అలాగే

మిగతా.. 2లో

## మోడీ బినామీ ఆదానీ

- ఆదానిని కాపాడుతున్న మోడీ
- ఈ ప్రయత్నాలను క్షేత్రస్థాయిలో ఎండగడతాం
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్13(నమస్తే ఉదయం): ఆదాని మోడీ గ్రూప్, ఆదాని మోడీ బినామీ అంటూ ఎపి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఆదానిని కాపాడే విషయంలో మోడీ చేస్తున్న ప్రయత్నాలను ఎండగడతాం అన్నారు. క్షేత్రస్థాయిలోకి మోడీ అవినీతిని తీసుకెళ్లేలా కార్యాచరణ ఉండబోతోందని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఎన్నికల సన్నద్ధత, సంస్థాగత విషయాలు, జాతీయ



మిగతా.. 2లో



## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

- త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి
- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,ఆగస్ట్ 13,(నమస్తే ఉదయం): హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని

మిగతా.. 2లో

## సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగలలు



- 15న వైరాలో భారీగా సీఎం రేవంత్ సభ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్13(నమస్తే ఉదయం): గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం

మిగతా.. 2లో






## హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

- ఆస్తుల రక్షణ కోసం 259మంది సిబ్బంది
- ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- చెరువుల పరిరక్షణపై రంగంలోకి దిగిన రంగనాథ్
- కమిషనర్ పనితీరుపై దానం ఆగ్రహం
- తన పనికి అడ్డొస్తున్నాడని విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్13,(నమస్తే ఉదయం): గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్‌కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 259 మంది ఆఫీసర్లు, సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు, 5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు,

మిగతా.. 2లో

## నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷–టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం.

భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమీషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని.... కమీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ



రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్థాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్ధపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

## మోడీ బినామీ ఆదానీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమావేశం చర్చలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై జూన్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రివ్యూ చేశారని వైఎస్ షర్మిల అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చ జరిగిందన్నారు. దేశ వ్యాప్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని.. అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్‌ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. సవివరంగా, ప్రజాస్వామ్య బద్ధంగా అందరి అభిప్రాయాలను గౌరవించే సంప్రదాయం ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో జరిగిన పరిణామాలపై చర్చ జరిగిందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ లెవనెత్తిందని తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదని విమర్శించారు. బీజేపీ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్త పోరాటాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ మీద బీజేపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణతో మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా చర్యలు తీసుకుందని వ్యాఖ్యలు చేశారు. సెబీ ఆదాని అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. సెబీని తన గుప్పెట్లో పెట్టుకొని ఆదానిని కాపాడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగవ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. కులగణనపై గ్రామస్థాయిలో పోరాటాలు చేయబోతోందని తెలిపారు. అవినీతిరహిత పాలన అంటూ బీజేపీ గొప్పలు చెబుతోందని.. కానీ ఆదాని – మోడీల అవినీతిని రాహుల్ గాంధీ ఎప్పుడో ఎండగట్టారన్నారు.?

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

## కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్13(నమస్తే ఉదయం): ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయి ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉంటున్న ఈ నేతలిద్దరి కస్టడీని సెప్టెంబర్ 2వరకు పొడిగించింది. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో వీరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

### గడవును ఆగస్టు 15 వరకు పొడిగించిన కాళోజీ వర్సిటీ

### హైకోర్టులో పిటిషన్ దాఖలు..విచారణ నేటికి వాయిదా

వరంగల్ఆగస్ట్13(నమస్తే ఉదయం): తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసింది. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభంకాగా.. 4 నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్–3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం



నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 49,143 మంది ర్యాంకులను ప్రకటించింది.

## గురుకులాల బాట పట్టిన మంత్రులు

◆ ప్రభుత్వం మొద్దునిద్ర వీడిందన్న కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్13(నమస్తే ఉదయం): రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై పార్టీ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిందని బిఆర్ఎస్ ప్రకటించుకుంది. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ హాస్టళ్ల బాటపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల హాస్టల్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. గురుకుల స్కూళ్ల సమస్యలపై మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 8నెలల్లో కలుషిత ఆహారంతో 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. తాజాగా బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజన వసతి కల్పిం చాలి. పాఠశాలల్లో వసతులు, సమస్యలను పరిష్కరిం చాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1000కు పైగా గురుకులాల్లో ప్రాణనష్టం జరగకుండా.. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు డిప్యూటీ సీఎం, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుందని ఆశిస్తున్నానని కేటీఆర్ ట్వీట్ చేశారు.

### సీతారామతో ఉమ్మడి జిల్లాలో

## గోదావరి గలగలలు

(మొదటి పేజీ తరువాయి)

కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లా డుతూ... ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబో తుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. రాజకీయ అసూయతో చేసే విమర్శలను తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. రాజకీయ వేధింపులు అరాచకం తన జీవితంలో లేవన్నారు. రాజకీయ విరోధులైన జలగం వెంగళరావు, రజబ్ అలీ ఇతర నేతలను వ్యక్తిగతంగా విమర్శ చేయలేదన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని... చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు ఏ పార్టీలో ఉన్నా అభిమానిస్తాం తప్ప వ్యక్తిగత విమర్శలు చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

5 మంది రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా రంగనాథ్ ఉన్నారు. 2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ స్టేషన్ ద్వారానే ఎస్వోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్క్ స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామ న్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్ ప్రొటెక్షన్‌తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది.

మంగళవారం నాడు జీహెచ్‌ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించ నున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని ÷ర్ అయ్యారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. హైడ్రా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ గురుబ్రహ్మ నగర్‌లో పేదల గుడిసెలు కూల్చివేసే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పార్క్ స్థలం అని చెప్పి ఈవీడీఎం వాళ్లు పెద్ద ప్రహరీ గోడ కడుతున్నారని.. బస్తీ వాసులకు దారి లేకుండా ప్రహరీ గోడ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. గోడ కట్టొద్దన్నందుకే ఈవీడీఎం అధికారులు తనపై కేసు పెట్టారని దానం తెలిపారు. హైదరాబాద్‌ను హైడ్రా అధికారులకేమీ రాసివ్వలేదని.. ప్రజా సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనపై 190 కేసులు ఉన్నాయని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు.




అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఎన్ఐఆర్ డి పీఆర్ – జె ఎన్ యు ఉన్నతాధికారులు

## పేదరికం లేని గ్రామాలు ఉండాలన్నదే నా కల

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలకు సరైన రహదారి కనెక్టివిటీ, త్రాగునీరు, విశాలమైన పాఠశాల భవనాలు, పంచాయితీ భవన్, ఆరోగ్య సౌకర్యాలు మొదలైనవి అవసరం అని గుర్తు చేశారు. దివంగత ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 2000లో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనని ప్రారంభించారని, దాన్ని దూరదృష్టి గల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా ముందుకు తీసుకువెళ్లారన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి చర్చించినప్పుడు, జల్ జీవన్ మిషన్ ప్రస్తావించదగిన మరొక పథకం, "అని ఆయన అన్నారు. భారతదేశం అంతటా మహిళలకు శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడం వల్ల వారు నాయకులుగా ఎదుగుతున్నారని అన్నారు. "అనేకమైన పాత్రలను నిర్వహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు సహకరించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు థింక్ ట్యాంక్ రూపంలో ఎన్ఐఆర్‌డిపిఆర్ పోషించిన ముఖ్యమైన పాత్ర కాకుండా, మరింత సామర్థ్యం పెంపుదల మరియు శిక్షణ కార్యకలాపాలు అవసరం, "అని ఆయన అన్నారు.

**పీజీ విద్యార్థులతో సమావేశం :**

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ చేస్తున్న విద్యార్థులను కలసి గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా పీహెచ్‌డీ కోసం న్యూఢిల్లీలోని జేఎన్‌యూ తో రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐ ఐ పీ ఏ) ప్రముఖుల సమక్షంలో సంతకాలు చేయబడ్డాయి.

అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి గ్రామ్ రోజ్‌గార్ సేవక్ (జీఆర్ ఎస్) కోసం ఆన్‌లైన్ కోర్సును కూడా ప్రారంభించారు.

ఆ తర్వాత శివరాజ్ సింగ్ చౌహాన్ క్యాంపస్‌లోని రూరల్ టెక్నాలజీ పార్కును సందర్శించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గ్రౌండ్ మోడల్ హౌస్ (డబుల్ బెడ్‌రూమ్)ను ప్రారంభించారు. ఇంటిని 409.5 చ.అ.లలో నిర్మించారు. రూ.4.04 లక్షల వ్యయంతో, చ.అ.కు రూ.987 వస్తుంది. పునాది కోసం రాండమ్ రబుల్ స్టోన్, ఇటుక స్తంభాలు, ఆర్‌సిసి బీమ్‌లు, కెమికల్ ట్రీట్ చేసిన వెదురు స్ట్రిప్స్‌తో బామ్‌క్రీట్ వాల్లింగ్, కోనికల్ టైల్స్ రూఫింగ్, ఫ్లోరింగ్ కోసం స్థానికంగా లభించే రాళ్లు మరియు ఆవు పేడ ఆధారిత పెయింట్‌తో పెయింట్ చేయడం వంటి సాంకేతికతలతో ఇల్లు నిర్మించబడింది.

మంత్రితో పాటు ఇతర ప్రముఖులు ఆర్ టీ పీ వద్ద మొక్కలు నాటారు మరియు పార్క్‌లోని మడ్ బ్లాక్ తయారీయూనిట్‌ను కూడా సందర్శించారు.

## ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్..

(మొదటి పేజీ తరువాయి)

చేశాడు.ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్ కు మధుమోహన్ ఫోన్ చేయడంతో..పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు డబ్బులు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఫోన్లో చెప్పాడు.పెద్దఅంబర్పేట్ వద్ద జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డికి మధుమోహన్ డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.కాగా సోమవారం రాత్రి నుంచే అంబర్ పేట మున్సిపాలిటీ తట్టి అన్నారం ఇందు అరణ్య 156 జిల్లాలోని భూపాల్ రెడ్డి నివాసంలో కూడా సోదాలు చేస్తున్నారు అధికారులు.కుటుంబ సభ్యులు బయటకు వెళ్లకుండా విచారణ సాగిస్తున్నారు.

పెద్ద మొత్తంలో నగదుతో పాటు పలు ఆస్తి పత్రాలు లభిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.ఈ దాడులలో ఏసీబీ సిటీ రేంజ్ 1 డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఇన్ స్పెక్టర్లు జానకిరామ్ రెడ్డి, నరేష్ ఇతర బృందం ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.వివరాలను తొందరలో మీడియాకు వివరిస్తామని ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం వెల్లడించారు.



## బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న

# ఐసిడిఎస్ సూపర్ వైజర్ సురేఖ

**గద్వాల(కేటిదొడ్డి), ఆగస్టు 13(నమస్తే ఉదయం):** కేటిదొడ్డి మండలం గువ్వల దీన్నే గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ ఆధ్వర్యంలో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్త పద్మ మాట్లాడుతూ చిన్నతనంలో పెళ్లి చేయడం వలన పిల్లల్లో ఆరోగ్య సమస్యలు, చదువుకు దూరం అవుతారు అని తెలియజేయడం జరిగింది. అలాగే బడి బయట పిల్లలు పాఠశాలలో ఉండి చదువుకోవాలని సూపర్వైజర్ సురేఖ గారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్త పద్మ మరియు అంగన్ వాడి టీచర్ కవిత నాగలక్ష్మి నజియా పాల్గొన్నారు.

## 16 లక్షల పంట రుణాలు

# పంపిణీ చేసిన దవణాకర్ గౌడ్

**శంషాబాద్, ఆగస్టు 13( నమస్తే ఉదయం):** రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కృషి చేస్తానని చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ అన్నారు. సహకార సంఘం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది శనివారం దీర్ఘకాలిక



రుణాలను అందజేశారు. రుణాలు తీసుకున్న రైతులు తిరిగి సకాలంలో చెల్లించి ఇతర రైతులకు సహకారం అందించేందుకు తోడ్పడాలని దవణాకర్ గౌడ్ సూచించారు . ప్రభుత్వం అందజేస్తున్న రుణపతకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుమారు (15 లక్షల 85000) రూపాయల పంట రుణాల చెక్కులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు, సీఈవో యాదయ్య సిబ్బంది సురేష్, మధుమతి, జగపతి బాబు చెక్కులు తీసుకున్న రైతులలో నవారి అనంతరెడ్డి, నవారి శ్రీనివాస్ రెడ్డి, పి పద్మ, కమ్మరి పాండురంగ చారి. పి శంకర్. శ్రీనివాస్ చారి తదితర రైతులకు చెక్కుల పంపిణీ చేశారు.

# గద్వాల ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నూతన ఎఫ్ఎసి ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కలందర్ భాష

**గద్వాల టౌన్, ఆగస్టు13(నమస్తే ఉదయం):** గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కు మంగళవారం నాడు ఎఫ్ఎసి నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ కలందర్ భాష బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు ఎం ఎ ఎల్ డి కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కలందర్ భాష ని ప్రియదర్శని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కళాశాలలో ఈవీఎంల కొరకు కూల్చిన గోడలను నిర్మించాల్సి ఉన్నందున సి పి డి సి మెంబర్ సాయి శ్యామ్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్



కు సమాచారం అందించారు. అందుకుగాను మంగళవారం ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 15 రోజుల్లో అన్ని పనులను పూర్తి చేసి విద్యార్థులకు, తరగతులకు ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని, ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ అధ్యాపకులు, లక్ష్మీ ప్రసాద్, పి సురేష్ బాబు, ఎం దేవుజ, బి జగన్మోహన్, ఎం వనిత, ఎం సమతా, శివకుమార్, రవికుమార్, మొదలగు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు

**శంషాబాద్, ఆగస్టు 13( నమస్తే ఉదయం):** శంషాబాద్ మాజీ సర్పంచ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేణిగుంట్ల గణేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సందడితో గణేష్ గుప్త నివాస గృహంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. మండల సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి. నీరటి రాజు ముదిరాజ్. కౌన్సిలర్లు అజయ్. .వై. కుమార్. మేకల వెంకటేష్. జహంగీర్ ఖాన్. చెన్నం అశోక్. పార్టీ నాయకులు తోకల మురళీకృష్ణ. పోతుగంటి దయానంద్. వేణు మాధవరెడ్డి. జ్ఞానేశ్వర్ యాదవ్. అంజాద్. మెరుగు సురేష్. సుభాష్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. కారింగుల దేవానంద్ గౌడ్.మనోజ్. పగడాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుష్మ



ఇంటింటికి వెళ్లి దోమ లార్వా ఎలా అభివృద్ధి చెందుతుందో చూపెడుతున్న సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాస్



సినీ నటులు గౌతమ్ రాజ్ నివాసానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న అక్షర డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినీలు

## ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా

# జాగ్రత్తలు తీసుకోండి : నామాల శ్రీనివాస్

### అత్తాపూర్ అక్షర మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**రాజేంద్రనగర్, ఆగస్టు13(నమస్తే ఉదయం):** ఇంటి పరిసరాల్లో ఉన్న పూల కుండీలు, పాడైన టైర్లు , పారేసిన వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రేటర్ దక్షిమండలం ఎంటమాలజీ విభాగం సీనియర్ ఎంట మాలాజిస్ట్ నామాల శ్రీనివాస్ అన్నారు. అత్తాపూర్ అక్షర మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి నీళ్లతో కలిసి అత్తాపూర్ పరిసర బస్తీలలో మంగళవారం ఇంటింటికి వెళ్లి దోమ లార్వ గురించి అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచినట్లయితే దోమలు వృద్ధి చెందుతాయని గుర్తు చేశారు. దోమల వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. అత్తాపూర్ లో నివాసం ఉండే సినీనటులు గౌతమ్ రాజ్ ఇంటికి వెళ్లి కూడా అక్షర డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినీలు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఇంటమాలజీ విభాగం మేనేజర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు



ఇంటి ముందు ఉండే చిన్న రోలులో నిలచి ఉన్న నీటిలో దోమ లార్వాను చూపెడుతున్న నామాల శ్రీనివాస్



200 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ లోపాల్గొన్న పల్లవి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



ప్రేమవతి పేట్ బస్తీలో ఇంటింటికి వెళ్లి జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న వై.శ్రీధర్, పి.మల్లేష్ యాదవ్ తదితరులు

# రాజేంద్రనగర్‌లో తిరంగా ర్యాలీలు

## - జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమాలు

**రాజేంద్రనగర్, ఆగస్టు13(నమస్తే ఉదయం):** హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడానికి పల్లవి స్కూల్స్ విద్యార్థులు మంగళవారం 200 మీటర్ల బారీ జాతీయ జెండాను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. పీడీపీ చౌరస్తా నుంచి ఉప్పర్ పల్లి, హైదర్ గూడ మీదుగా అత్తాపూర్ వరకు ర్యాలీ కొనసాగింది. వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ నెల 15న ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ఇంటింటికి జెండాలను పంపిణీ చేసిన నవ యువ యువజన సంఘం సభ్యులు :**

శివరాంపల్లి బస్తీలో నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాలను ఎగురవేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ఎర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డితో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

**ప్రేమావతి పేట్, భవాని కాలనీలో జాతీయ పతాకాలను పంపిణీ చేసిన బీజేపీ నాయకులు :**



శివరాంపల్లిలో జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న నవ యువ యువజన సంఘం సభ్యులు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, హర్ ఘర్ తిరంగా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ వై.శ్రీధర్ నాయకత్వంలో మంగళవారం ప్రేమవతి పేట్, భవాని కాలనీలలో ఇంటింటికి తిరిగి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 15న ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాలను ఎగురవేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో నాయకులు పి.మల్లేష్ యాదవ్, అడికే జనార్ధన్, ఎన్.జగన్, బొమ్మరాజు నరసింహా, ఎడ్ల కాడి రవి, బండి నరోత్తం రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ కాలనీలోని ఫిష్ మార్కెట్లో అక్రమ దందా...

### గత పదేన్నేళ్లుగా టీఆర్ఎస్ నాయకుల మాఫియా సామ్రాజ్యాన్ని కొనసాగనివ్వం : కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ నాయకుల మాఫియా వ్యాపార సామ్రాజ్యం నడిచిందని ఇకపై ఎలాంటి లావాదేవీలు ఉండవని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. రోడ్డుపై తోపుడు బండి వ్యాపారి దగ్గర నుంచి ఫుట్ పాత్ వ్యాపారులు, ఫ్లై ఓవర్ల కింద, నర్సరీ దగ్గరనుంచి రైతు బజార్, ఫిష్ మార్కెట్, అక్రమ నిర్మాణాలు, పార్కుల కబ్జాల వరకు ప్రతి దాంట్లో ఎమ్మెల్యే కృష్ణారావు అతని అనుచరులు గత పదేళ్లుగా దోచుకుతిన్నారని రమేష్ ద్వజ మెత్తారు. కెపిహెచ్బి కాలనీలోని ఫిష్ మార్కెట్లో అక్రమ దందా నడుస్తుందని, వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి మార్కెట్ ను పరిశీలించారు. ప్రతి షాప్‌కు వెళ్లి షాపు మీ దేనా అంటూ నిర్వాహకులను ప్రశ్నించారు. ఇక్కడున్న షాపుల్లో సగం కంటే ఎక్కువ మంది షాపు ఎలాటైన వారి కంటే బయట వారే ఉండటం నాయకుల దృష్టికి వచ్చిందని, రాజేష్ రాయ్ అనే బయట వ్యక్తి ఫిష్ మార్కెట్లో నాలుగు షాపులు తను లేకుండానే అద్దె వసూలు చేయడంపై బండి రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రమేష్ మీడియాతో మాట్లాడుతూ మత్స్యకారులు పేదవారి జీవనోపాధి ఏర్పాటు కోసం ప్రభుత్వం ఈ మార్కెట్ ను ఏర్పాటు చేస్తే గత టీఆర్ఎస్ పాలకులు తమ స్వార్థం కోసం చీమలు పెట్టిన పుట్టల్లో పాములు చేరినట్టు పేదవారి కోసం కేటాయించిన షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం



మత్స్యకారులకు రూ. 1400, రూ.2000 చొప్పున షాపులు కేటాయిస్తే టిఆర్ఎస్ నాయకులు వాటిని రూ.15 వేల నుండి 20వేలకు వేరే వారికి అద్దెకిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కేటాయింపులన్నీ రద్దు చేసి త్వరలో అసలైన మత్స్యకారులకు, పేదలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు.

అనంతరం కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఇళ్ల మధ్యన కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని రమేష్ పరిశీలించారు. తమ వ్యాపారం కోసం మొత్తం రహదారినే మూసివేసి మద్యం దుకాణాన్ని నిర్వహించడంపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇక్కడ పట్టపగలు రహదారిపైనే తాగుబోతులు మద్యం సేవిస్తూ హల్ చల్ చేయడంపై దుకాణదారుడిపై బండి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుండి మూసాపేట డిప్యూటీ కమిషనర్ కు ఎక్సైజ్ సీఐకు ట్రాఫిక్ సి ఏ తో మాట్లాడి విషయాన్ని వారి దృష్టికి తీసుకు వచ్చి ఇక్కడ తలెత్తుతున్న పరిణామాలపై రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

**గోపాల్ నగర్‌లో పార్కు స్థలం పరిశీలన...**

వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న గోపాల్ నగర్ పార్కు స్థలాన్ని రమేష్ పరిశీలించారు. ఇక్కడ మొదటి లేఅవుట్, రెండో లేఔట్, ఫైనల్ లేఅవుట్ అంటూ కనీసం ఒక్క పార్కు కూడా లేకుండా భూపాకాసురులు మొత్తం మింగేశారని, ఎక్కడో ఒక మూలన కొద్ది స్థలం ఉంటే దాన్ని కూడా కొత్త లే అవుట్ అంటూ మింగే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న బండి రమేష్ ఆ స్థలాన్ని పరిశీలించారు. దీనిపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని, వారు స్థలాలు కబ్జా కాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, శివ చౌదరి, బచ్చుమల్లి, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, సంజీవ, మైకెల్, పొదుగు అప్పారావు, రజిత, రేష్మ, జోజమ్మ, వనజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా
# మునుగాల సుధాకర్ రెడ్డి



**శంషాబాద్ ,ఆగస్టు 13 (నమస్తే ఉదయం):** శంషాబాద్ రెడ్డి సేవా సమితి అధ్యక్షుడిగా మూలకాల సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం శంషాబాద్‌లో జరిగిన రెడ్డి పరివార్ సమావేశంలో సభ్యులందరూ ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు . సుధాకర్ రెడ్డి మూడు పర్యాయాలు హాలో చిన్న గొల్లపల్లి సర్పంచ్‌గా ఆయన ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన సతీమణి అమృత రెడ్డి శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు.
గత రెండున్నర సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన శంషాబాద్ రెడ్డి సేవా సమితి కార్యవర్గం ఎన్నికలు మంగళవారం ఉదయం వై.ఎన్.ఆర్.గార్డెన్‌లో నిర్వహించారు.

ఈ ఎన్నికలలో ఎయిర్ పోర్టు కాలనీకి చెందిన మునుగాల సుధాకర్ రెడ్డి ని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంషాబాద్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. మిగతా కార్యవర్గాన్ని వచ్చేవారం జరిగే సమావేశంలో ఎన్నుకొనుటకు తీర్మానించారు. రెడ్డి సేవా సమితి నాకు అప్పజెప్పిన బాధ్యతను త్రికరణ శుద్ధితో నెరవేరుస్తానని గతంలో మాదిరిగా రెడ్డి సేవా సమితి ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
ఈ సమావేశంలో బుచ్చి రెడ్డి, మహేందర్ రెడ్డి,శంకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, చక్రధర్ రెడ్డి, చెన్నా రెడ్డి, బాబు రెడ్డి, లవకుశ రెడ్డి, గురువా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన
# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)**
శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 40 లక్షల నిధులతో నిర్మాణ పనులు పూర్తిచేసి నూతన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని



పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మించిన కార్పొరేటర్ ను కాలనీ వాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, సంగమేష్, రవీందర్, అజామ్, బుజమ్మ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ నుంచి ఫోన్ చేస్తున్నాం అంటూ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డికి బెదిరింపులు

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 13(నమస్తే ఉదయం):** ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న నరమేధం ని ప్రశ్నించిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్కా బాల్ రెడ్డి కి పాకిస్థాన్ కోడ్ గాల(o92)వాట్సాప్ నంబర్ల తో బెదిరింపులు వస్తున్నాయ్. 12.08.2024,13.08.2024 నా పదే పదే బాల్ రెడ్డికి పాకిస్తాన్ నంబర్ల నుండి కాల్ చేసి హిందువుల కోసం మాట్లాడితే ఇబ్బందులు పడతావని చెప్పినట్టు తెల్సింది. ఈ విషయమై బాల్ రెడ్డి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఇలాంటి బెదిరింపులకి తాను భయపడేది లేదు అని,బిజెపి కార్యకర్త ఎటువంటి బెదిరింపులకి లొంగరని, హిందువుల అభ్యున్నతికి తాను మాట్లాడాను తప్పా,ఎవ్వరిని కించపరచలేదు అని బాల్ రెడ్డి తెలియజేసారు. తెలంగాణ పోలీస్ లు,పాకిస్థాన్ నంబర్ల మీద విచారణ చేసి,తమ నాయకునికి రక్షణ కల్పించాలని బీజేపీ నాయకులు అన్నారు.




తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 13(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయానికి కేంద్ర వ్యవసాయ , రైతుల సంక్షేమ మంత్రి , గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జనరల్ కౌన్సిల్ మీటింగ్‌కు మొదటి సారి వచ్చిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ కలిసి శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు.



కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను శాలువాతో సన్మానిస్తున్న బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

# హర్ ఘర్ తిరంగ మనందరి బాధ్యత...

## - మాధవరం కాంతారావు...

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం):** భారతదేశ 78వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి ప్రధాని నరేంద్ర మోదీ "హర్ ఘర్ తిరంగ" మహోద్యమానికి శ్రీకారం చుట్టారని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు రావు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంతారావు మంగళవారం వివేకానంద నగర్ లోని వారి నివాసం వద్ద జాతీయ జెండాను పార్టీ శ్రేణుల సమక్షంలో ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరుల మదిలో దేశభక్తిని ప్రేరేపించేందుకు ఆగస్టు 13నుండి15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈ



కార్యక్రమాన్ని చేపట్టామని, మొన్న శ్రీలంక, నేడు బంగ్లాదేశ్ వంటి పలు దేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొని, అక్కడి ప్రజల తిరుగు బాటుతో ప్రధానులు పారిపోవాల్సిన పరిస్థితులను మనం చూస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందనీ, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రతి పౌరుడు భారత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలకు దేశభక్తి స్ఫూర్తిని నింపాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయభావనే అత్యుత్తమమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని కాంతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కేశవ్, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస్, మని భూషణ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్, బిజెపి శ్రేణులు గోపి, పూజారాం, సుదర్శన్, వెంకటరమణ రెడ్డి, లాల్ బహదూర్ తదితరులు పాల్గొన్నారు.



సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్ సంతోష్, హాస్టల్లో విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలి: కలెక్టర్ సంతోష్

## ఈనెల 16 నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు నిర్వహించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం):** వసతి గృహాల విద్యార్థులకు ఈనెల 16 నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలను, గంజిపేట – బిసి వసతిగృహం–బి లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఈనెల 16 నుండి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న 3వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు చదివించి వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం ప్రతిరోజు మంచి పౌష్టికాహారాన్ని అందించారన్నారు. ఈ సందర్భంగా వంట గదులను,



వంటశాలలో వంటలు తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

భోజనశాలలను, మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరుగుదొడ్లను, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులందరినీ ఒకే దగ్గర కాకుండా తరగతుల వారుగా విభజించి విడివిడిగా ఉండేలా చూడాలన్నారు. వసతి గృహాలకు అవసరమైన తలుపులు, కిటికీల మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అంతకు ముందు స్థానిక ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాలలో కలెక్టర్ సందర్శించారు. గత ఎన్నికలలో భాగంగా ఎన్నికల అవసరాలకు కళాశాలలో అవసరమేరకు నిర్మూలించిన గోడలను వెంటనే పున: నిర్మించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారాలను ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి పనులను వచ్చే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ భాష, కళాశాల కమిటీ సభ్యులు సాయి శ్యామ్ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడుతూ, కళాశాల కోసం వసతి గృహంతో పాటు ఒక లైబ్రరీ, బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.


ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ ప్రగతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారులు బి.సరోజ, పంచాయతీరాజ్ ఈ ఈ దామోదర్ రావు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ అభియాన్‌లో భాగంగా
# ఘనంగా జాతీయ జెండాలతో ర్యాలీ..

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం):** ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా "హర్ ఘర్ తిరంగ" అభియాన్ కార్యక్రమంలో భాగంగా హర్ గర్ తీరంగా కార్యక్రమం గద్వాల జిల్లా బిజెపి కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో విద్యార్థులు, యువకులతో భారీ ర్యాలీ మరియు జాతీయ గీతాలపాన కార్యక్రమం నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా హర్ గర్ తీరంగా కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూలి...ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ సుభిక్షంగా, సురక్షితంగా అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థను కలిగి ఉందని నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వగురుస్థానంలో ఉంచుటకు నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందులో భాగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో భారతదేశం గతంలో 11వ స్థానంలో ఉండేదని గత 10 ఏళ్ల మోడీ సమర్థవంతమైన పాలనలో ఇప్పుడు 5వ స్థానానికి చేరుకుందని, ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో పౌరుల ప్రథమిక రక్షణ అత్యంత ఆందోళనకరంగా ఉన్నా భారతదేశంలో అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఉందని, దేశపౌరులకు గృహనిర్మాణం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలతో పాటు అవసరమైన అన్ని రకాల మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.



ఇలాంటి సమయంలో 75 ఏళ్ళ భారత స్వాతంత్ర్య మహోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవలని, ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,




అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,కౌన్సిలర్ రజక జయశ్రీ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ,లత్తి పురం రామి రెడ్డి,గీత రెడ్డి,డబ్బిలేటి నరసింహ బిజెవైఎం నాయకులు తరుణ్, గాంజా సాయి ,తిరుమల్,మోహన్ రెడ్డి, రాజశేఖర్, పవన్, విరేష్ రెడ్డి కోట్ల, ప్రదీప్, రాజు తదితరులు ఉన్నారు..

## బంగ్లాదేశ్ అల్లర్లలో మృతి చెందిన
# హిందువుల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తి ర్యాలీ

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 13(నమస్తే ఉదయం):** బంగ్లాదేశ్ లో హిందువుల దేవాలయాల పైన, హిందువుల పైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందువుల మహిళలలు కొవ్వొత్తుల ప్రదర్శన పెంచారు. ఘోరమైన అత్యాచారాలను నిలువ రించాలని నల్ల కండువాలు ధరించి నిరసన తెలియజేస్తూ మృతుల కుటుంబాలకు ఆత్మకు శాంతి చేకూరాలని నిన్న రాత్రి అత్తాపూర్ డివిజన్ బిజెపి నాయకులు పెంజర్ల వెంకట్ రెడ్డి విజయ్ , శశికాంత్ శర్మ ముఖేష్ బిరాధర్ , జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వాసుల ఆధ్వర్యంలో రాంబాగ్ గ్రౌండ్ నుంచి నంది ముసలయి గూడ హనుమాన్ టెంపుల్ చౌరస్తా వరకు శాంతి యుతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్ర సంగీత , మల్లారెడ్డి , రంగారెడ్డి

జిల్లా బిజెపి కార్యదర్శి మొంద్ర కొమురయ్య, అత్తాపూర్ కార్పొ రేటర్ మొంద్ర సంగీత, తెలంగాణ రాష్ట్ర గోరక్షక అధ్యక్షులు కాలు సింగ్ అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సులిగే వెంకటేష్, గౌరిగే రాజు పైల్వాన్, యం. గౌరీశంకర్, విజయ్ రౌత్, ఠాకూర్ విశాల్ సింగ్, తాటి రాజు, కార్తీక్ , హైదర్ గూడ, అత్తాపూర్ రాంబాగ్ ,పాండురంగ నగర్, మారుతి నగర్, సాయి నగర్, శివాజీ నగర్ ,యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733